# సంస్కృతిని విడనాడకుండ ఒక విద్యార్థి యేసునందు విశ్వాసముంచుట

నేను ఉన్నత పాఠశాలలో ఉన్నప్పుడు, అద్భుతకార్యములయందు నమ్మికయుంచలేదు కాబట్టి క్రైస్తవ్యములో వివరించబడిన దేవుడు నాకేమి అర్థము కాలేదు. దేవుడు ఈ లోకములో చెడును ఎందుకు అనుమతిస్తున్నాడో నాకర్థము కాలేదు. ప్రేమగల దేవుడు మానవులను నరకానికి ఎందుకు పంపిస్తాడో నేను గ్రహించలేకపోయాను. నేను దేవుని సేవింపవలెనని లేక ఆయన నా జీవితములో జోక్యము కలుగజేసికొనవలెనని కోరుకొనలేదు ఎందుకంటె నన్ను నేను సేవించుకొనవలెనని కోరుకొంటిని. దేవుని నమ్మిన, నాకు తెలిసిన ప్రతివారు ఈ విధంగానే అనుకొనుచున్నట్లు కన్పించారు ఎందుకంటె వారు మత సంబంధమైన కుటుంబములో పెరిగారు. ఇంకో విధంగా చెప్పాలంటె దేవునిమీద వారికిగల విశ్వాసము కుటుంబ పారంపర్యాచారముల మీద ఆధారపడి ఉందిగాని సత్యము మీద కాదు. అయినను, నాలుగు సంవత్సరముల తరువాత నేను క్రైస్తవుడనైనప్పుడు, దేవుడు కోరుకొనిన ప్రకారము నా జీవితమును జీవించవలెనని నమ్మితిని ఎందుకంటె నా తలిదండ్రులు, నా స్నేహితులు, నా సమాజము లేక నేను, ఎట్లా జీవించాలని నమ్ముతామో దానికంటె అన్ని ఎరిగిన మరియు సర్వశక్తిగల దేవునికి నా జీవితానికి ఏది మంచిదో అందరికంటె ఎక్కువగా తెలుసు కాబట్టి ఇది ఎక్కువ ముఖ్యమైన మరియు ఎక్కువ జ్ఞానవంతమైనదని నేను నమ్మితిని.

ఈ నాలుగు సంవత్సరాల కాలములో దేవుని గురించి, మతమును ప్రత్యేకించి క్రైస్తవ్యమును గురించి ఏమి నమ్మితిమో దానిలో ఖచ్చితమైన మలుపు తిరిగితినని స్పష్టమగుచున్నది. దేవుని ఉనికిని ప్రశ్నించిన వ్యక్తిగా ఉండిన స్థితినుండి నా జీవితము కొరకైన ఆయన చిత్తమును వెదకే వ్యక్తిగా అగుటకు దేవుడు నా హృదయమును మార్చిన సంఘటనలను ఈ రోజున మీతో పంచుకొనవలెనని కోరుచున్నాను. దీనితోపాటు, నా జాతికి సంబంధించిన సాంస్కృతిక వారసత్వ కారణంగా క్రైస్తవుడనగుటకు నేనెదుర్కొన్న కొన్ని అడ్డంకులను మీతో చర్చించాలని ఆశపడుచున్నాను.

నేను ఉన్నత పాఠశాలయందున్నప్పుడు, నా సహోదరి కళాశాలలో ఉండిన దినాల్లో ఆమె క్రైస్తవురాలైనది. ఆమె క్రైస్తవురాలైనప్పుడు సాంస్కృతిక వారసత్వపు నమ్మకాలకు వ్యతిరేకంగా ఉన్నదానిని నమ్ముచున్నదని ఎందుకు చెప్పుచున్నదో అని నేను కుతూహలంగా ఉంటిని. నా తల్లిదండ్రులు హిందువులుగా పెంచబడినప్పటికిని, నా సహోదరిని, నన్ను ఎప్పుడుమా ఆ మతముయొక్క నమ్మకాలకు పరిచయము చేయలేదు. భారత సమాజములో మతమునకు మరియు సంస్కృతికి చాల దగ్గరి సంబంధమున్నది కాబట్టి ఒక వ్యక్తి ఏ సంస్కృతిలో జన్మిస్తాడో, ఆ సంస్కృతి అతని మత నమ్మకాలను నిర్ణయిస్తుందని చాలమంది భారతీయులు నమ్ముతారు. మతము మరియు సంస్కృతికి గల ఈ దగ్గరి సంబంధమే చాలమంది భారతీయులు ఒక ప్రత్యేకమైన మతముతో తమ్మునుతాము గుర్తించలేకపోయినప్పటికి, ఈ విశ్వమును గూర్చిన కొన్ని విషయాలను తరచుగా నమ్మేటట్లు కూడా చేస్తుంది. దీని ఫలితంగా, నన్నునేను హిందువునిగా గుర్తించకపోయినప్పటికిని, చాల హిందూ ఆలోచనలను నమ్ముచూ పెరిగితిని. ఉదాహరణకు, దేవుడనే వాడు ఉంటే అనేక మార్గములు ఆయన దగ్గరికి మనలను చేరుస్తాయి అని నమ్మితిని. ఇంకొక విధంగా చెప్పవలెనంటె అన్ని మతములు కనీసము పాక్షికంగా సత్యమైనవని అనుకొంటిని. తూర్పున ప్రజలకు ఏ విధంగా హిందూత్వము, సిక్కు మతము మరియు బౌద్ధమతము ఉన్నవో అదే విధంగా పాశ్చాత్యులకు క్రైస్తవ్యము వారి మతమని కూడ అనుకొంటిని.

ఈ విధంగా మతమును గూర్చి నేను అనుకొనినందున, క్రైస్తవురాలు కావలెననే నా సహోదరి నిర్ణయము నన్నెంతో కలవరపరచినది మరియు కుతూహల పరచినది. కాని నా సహోదరి స్వతంత్రముగా యేసునందు నమ్మికయుంచి నందున, నేను నా సహోదరి విచక్షణను పొగడినందున, దేవుని గూర్చి బైబిలు గ్రంథము చెప్పుచున్నవన్నియు నిజంగా సత్యమేనా అని ఆశ్చర్యపడుట ప్రారంభించితిని.

తరువాతి రెండు సంవత్సరముల వరకు దేవుని ఉనికిని గూర్చిన సంభాషణలు నాకును నా సహోదరికిని మధ్యన జరిగినవి కాని ఆమె చెప్పినదేదియూ నా

మనస్సును మార్చలేదు. ఒక దినమున సి.ఎస్. లూయిస్‌చేత వ్రాయబడిన కేవలము క్రైస్తవ్యము మరియు జోష్ మెక్‌డొవెల్‌చే వ్రాయబడిన వడ్రంగి కన్న ఎక్కువ అనే రెండు పుస్తకములను చదువుటకు నాకు ఆమె ఇచ్చెను. నేను ఆ రెండు పుస్తకములను చదివి క్రైస్తవ్యమును గూర్చి రెండు ఆసక్తికరమైన విషయములను కనుగొంటిని. నేను గమనించిన మొదటి విషయమేమనగా క్రైస్తవ విశ్వాసము జీవిత తత్వశాస్త్రము మీదనే ఆధారపడదుగాని యేసు క్రీస్తు జీవితము, సిలువ మరణము మరియు పునరుత్థానము అనే చారిత్రాత్మిక సంఘటనల వాస్తవికతల మీద ఆధారపడుతుంది. క్రైస్తవ్యమును గురించి నేను గమనించిన రెండవ విషయమేమిటంటే మరణానంతరము దేవునితో తిరిగి కలుపబడుటకు ప్రజలు తప్పక పరిపూర్ణ జీవితమును జీవించవలెనని చాల మతములు చెప్పుచుండగా, మానవులు పరిపూర్ణులుకాదని మరణానంతరము దేవునితోనుండుటకు వేరొక మార్గము అనుగ్రహించబడాలని క్రైస్తవ్యము ఒప్పుకొనుచున్నది. క్రైస్తవ్యములోని ఈ రెండు విషయాల కలయిక, మతములలో కొన్ని పోలికలున్నప్పటికిని, వాటి మధ్య కొట్టొచ్చేటట్లు కన్పించే భేదములు - అవన్నియు సత్యములు కావని చూపుచున్నవి; అవన్నియు దేవుని సరిగా వర్ణించుటలేదు లేక వాటిలో ఒకటి మాత్రమే సరియైనది. ఎందుకంటే, నాకు తెలిసిన ఇతర మతములనుండి క్రైస్తవ్యము చెప్పే విషయములు మరియు దాని ఆధారము చాల విభిన్నముగా ఉండెను కనుక నేను దాని గూర్చి మరి ఎక్కువగా నేర్చుకొనవలెనని కోరితిని.

నేను కళాశాలలో ఉన్న తొలి దినాల్లో ఉన్నత పాఠశాలలో ఉండిన నా క్రైస్తవ స్నేహితునితో ఎక్కువగా మాట్లాడుచుంటిని. అతడు క్రైస్తవుడని నాకు తెలియును కాబట్టి ఆతడు దేనిని, ఎందుకు నమ్మేవాడో అని ప్రశ్నలు వేయుచుంటిని. నాకు చాల ప్రశ్నలుండినందున, దేవుని గూర్చి మరియు క్రైస్తవ్యమును గూర్చిన వారి ప్రశ్నలకు జవాబులను కనుగొనుటలో ఆసక్తిని కల్గిన క్రైస్తవేతరుల కొరకు పరిశోధన చర్చ గుంపు అని పిలువబడే దానిని గూర్చి ఆయన నాకు చెప్పెను. నేను ఆ చర్చకు వెళ్ళుటకారంభించితిని. " దేవుడున్నాడని నీకు ఎట్లు తెలియును?", " క్రైస్తవ్యము ఒక్కటే ఎందుకు దేవునియొద్దకు మార్గము?" మరియు " దేవుడు మనలను ఇంతగా ప్రేమిస్తే,

ప్రజలు ఎందుకు నరకానికి వెళ్తారు ?" అనేటటువంటి ప్రశ్నలకు జవాబులు పొందితిని. ప్రశ్నలు అడుగుచూ, ఆ గుంపుయొక్క నాయకులు ఏమి విశ్వసించిరో దానిని సవాలు చేయుచూ ఒక సంవత్సరము గడిపిన తర్వాత క్రైస్తవ్యమును గూర్చిన నా మానసిక అనుమానములన్నియు తీసివేయబడినవి.

అయిననూ, ఏదో విధంగా దీనితో నేను తృప్తిపడలేదు. నేను మాట్లాడిన క్రైస్తవుల దేవుడు వ్యక్తిగత సంబంధముగలవాడని ఎంతో ఎక్కువగా(చురుకుగా) మనలను ప్రేమించినాడని నాతో చెప్పిరి. నా జీవితములో క్రీస్తును అనుభవించకపోతే ఆయనను నేను నమ్మలేను కాబట్టి దేవుడు తన్నుతాను నాకు బయలుపరచు కొనవలెనని ప్రార్థించితిని. నెలలు గడుచుచుండగా క్రీస్తుతో తమ జీవితాన్ని జీవించిన వారికి క్రీస్తుతో తమ జీవితాన్ని జీవించని వారికి మధ్యగల భేదముల వంటి చిన్న విషయములను నేను గమనించుటకు మొదలుపెట్టితిని. క్రీస్తుతో తమ జీవితమును జీవించినవారు దేవుడు వారు నిర్ణయములు తీసికొనుటలో సహాయము చేసెనని వారికి తెలియును కనుక వారు తీసికొనిన నిర్ణయముల విషయములో వారు ఆత్మ విశ్వాసమును కలిగియున్నట్లుగా కన్పించిరి. వారు దేవునికి విధేయత చూపుటకు ఆయనపట్ల తమకుగల ప్రేమను బట్టి ఇతరులపట్ల, క్రైస్తవేతరుల పట్ల కూడా తమ ప్రేమను కనుపరచిరని నేను గమనించితిని. నేను మంచివారైన క్రైస్తవేతరులను ఎరిగియుండినప్పటికిని, వారు తమ మంచికొరకై వారికంటె ఎక్కువ శక్తిగల్గినదేదో వారి జీవితములను నియంత్రిస్తుందని తెలిసికొనే అంతర్ శాంతిని పొందలేని స్థితిలోనున్నారు. తరువాత కొన్ని నెలలలో క్రీస్తుచేత నడిపించబడిన మరియు అహం చేత నడిపించబడిన జీవితాల మధ్య పెరుగుచున్న వ్యత్యాసములను చూచుట ద్వారా క్రీస్తుతో జీవించడం క్రీస్తులేకుండ జీవించడంకంటె మంచిదని తెలిసికొంటిని. దీనిని తెలిసికొనిన తర్వాతకూడా నేను క్రైస్తవుడనైతే నా తలిదండ్రులు మరియు స్నేహితులు ఏ విధంగా నాతో వ్యవహరిస్తారోయని భయపడితిని. నా తలిదండ్రులు, నా సహోదరి క్రీస్తునందు విశ్వసించుటను ఒప్పుకొనలేదు కాబట్టి వారు ఏమనుకుంటారోయని నేను భయపడితిని. క్రైస్తవ్యము విశ్వమును గూర్చి దేవుని ఇతర ప్రత్యామ్నాయ దృక్పథాలను కొట్టివేయును కనుక నా తండ్రి అది చాల ప్రత్యేకించబడినదని అనుకొన్నారు. యేసు దేవుడనే క్రైస్తవ వాక్కును

తర్కించలేదుగాని ఆయా స్థలములలో ఆయా సమయములలో కృష్ణ మరియు మహమ్మద్‌వంటి మత సంబంధమైన వ్యక్తులు కూడా ప్రజల అవసరాలను తీర్చుటకు పంపబడిన దేవుని అవతారములని చెప్పెను. మరొకవైపు, నా తల్లి హిందూత్వమును నిరాకరించుట అంటె మన సంస్కృతినే నిరాకరిస్తున్నట్లు అనుకునేది. ఆమె పిల్లలు క్రైస్తవ్యము చెప్పే వాటిని హత్తుకొనుచూ హిందూత్వపు నమ్మకాలను విస్మరిస్తున్నారు కనుక భారత దేశములోగల మా కుటుంబము నా తల్లిని ఒక చెడ్డ(నిజాయితీ లేని) తల్లిగా భావిస్తారని ఆమె భయపడింది. మేము భారతీయులను పెండ్లి చేసికొనమని ఆమె అనుకొని నందుకు కూడా భయపడింది ఎందుకంటె భారతీయ క్రైస్తవులు చాల తక్కువ మంది ఉన్నారు మరియు చాల తక్కువ మంది హిందువులు క్రైస్తవులను పెండ్లి చేసికొనుటకు ఆలోచించుదురు.

నా తలిదండ్రులు నేను క్రైస్తవుడనగుటకు ఈ అడ్డంకులను చెప్పినపుడు నేను వాటిని తీవ్రముగా ఆలోచించితిని. అయినను, నేను యేసు ప్రేమను నా జీవితములో అనుభవించితిని కాబట్టి అన్ని మతములు నిజము కాలేవని నేను ఎరుగుదును, నేను నా తండ్రి అడ్డంకులను అంగీకరించలేదు. నా తల్లి అడ్డంకులకు సంబంధించినంతవరకు మతము, సంస్కృతి - ఈ రెండు విడదీయగల విషయములుగా చూచితిని మరియు నేను నా మత వారసత్వమును అంగీకరించకపోయినప్పటికి నా భారతీయ సంస్కృతిని హత్తుకొనగలనని నాకు తెలియును. నేను క్రీస్తునందు నమ్మికయుంచియున్నాను కనుక దీనిని తెలిసికొనియున్నాను. దేవునితో నిరంతరముగా ఉండే సంబంధమును కల్గియుండుటకొరకు నా తలిదండ్రులను, నా బంధువులను అశాంతికి గురిచేసే అపాయమునెదుర్కొనడానికి సమ్మతించితిని. మరియొక విధంగా చెప్పవలెనంటె, నా తలిదండ్రుల, స్నేహితుల మరియు అవిశ్వాసులైన సమాజపు అంగీకారముకొరకు, దేవునితోగల నిత్యత్వమును తిరస్కరించుట యోగ్యమైనది కాదు. అప్పుడు మాత్రమే నేను యేసును నా ప్రభువు మరియు రక్షకునిగా అంగీకరించుటకు సిద్ధముగానున్నానని, నేను నమ్మినదాని వలన తగిన ఆత్మ విశ్వాసమును కలిగియున్న స్థితికి వచ్చియున్నానని అనుకొంటిని. నీవు దేవుని శ్రద్ధగా వెదకుచున్నట్లైతే, కాని నీకు యేసు తెలియవట్లైతే, దేవుడు

తన్నుతాను నీకు బయలుపరచుకోవాలని ప్రార్థించుటకు నిన్ను ప్రోత్సహించు చున్నాను. లూకా 11 : 9-10లో యేసు తన శిష్యులకు ఈ విధంగా చెప్పు చున్నాడు, " అటువలె మీరును అడుగుడి, మీకియ్యబడును; వెదకుడి, మీకు దొరకును; తట్టుడి, మీకు తీయబడును. అడుగు ప్రతివానికియ్యబడును, వెదకువానికి దొరకును, తట్టు వానికి తీయబడునని మీతో చెప్పుచున్నాను. "

దేవుని తెలిసికొనుటకు నా ప్రార్థనలకు జవాబిచ్చుటలో దేవుడు ఎంతో నమ్మకముగా ఉండెను మరియు నీ ప్రార్థనలకు జవాబిచ్చుటలో కూడా ఆయన నమ్మకముగానుండును.

ఎం.ఎస్.